


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 25, మార్చి 2024





# రారండోయ్ వేడుక చూద్దాం

- నేడే బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..
- ముస్తాబైన కళ్యాణ వేదిక..
- శోభయామానంగా దర్శనమిస్తున్న ఆలయ ప్రాంగణం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 28 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు సుప్రభాత సేవ, ఆరాధన, బాలభాగ నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, చతురక్షణ వేదితహస పురాణ సూత్ర ప్రబంధ పారాయణాలు, జపాలు, వైనత్రేయప్రతిష్ట, అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, నిత్య పూర్ణాహుతి, ద్వజారోహణము, పరిహారం మహా నివేదన, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలోని ధ్వజస్తంభంపై గరుడ పట్టాన్ని ఎక్కించిన తర్వాత ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు ఆరాధన చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించుకుంటారు. ఆ నైవేద్యాన్ని సంతానం లేని దంపతులకు యజ్ఞాచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు అందజేశారు.

2 లో..

## జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ,ఎస్పీ






2 లో..

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని,సాబీర్ పాషా





2 లో..

## ఇల్లందు మున్సిపల్ పరిధిలో 300 వీధిలైట్ల ఏర్పాటు

### మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**-ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులలో వీధి దీపాల ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు వీధిలైట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఇల్లందు మున్సిపల్ కమిషనర్ యాదగిరి, డి ఈ నవీన్ కుమార్ సూచనలతో ఇంజనీరింగ్ సెక్షన్ ఆధ్వర్యంలో విద్యులైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని సమస్య ప్రాంతాలు గుర్తించి అతి త్వరలో పూర్తిస్థాయిలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



## దోచుకున్న దొంగలు బాగానే ఉన్నారు



- కష్టపడి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలపై నిందలా..?
- ఆగ్రహం వ్యక్తం చేసిన పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం.

2 లో..



# రారండోయ్ వేడుక చూద్దాం

ఈ నైవేద్యాన్ని సంతానం కావాలని కోరుకునే మహిళలు తీసుకుంటే సంతాన ప్రాప్తి అవుతుందని ఆగమ శ్లోకంలో ఉంది. ఉండటమే కాదు శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గత కొన్నాళ్లుగా ఈ వేడుకను నిర్వహిస్తున్న సమయంలో నైవేద్యాన్ని సేకరించిన మహిళలు గర్భం దాల్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి.





**-రారండోయ్ వేడుక చూద్దాం:-** బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవం సోమవారం రాత్రి 10 గంటలకు జరగనున్నది.శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి పెళ్ళికొడుకాయ్యాడు. శ్రీదేవి భూదేవిని వివాహమాడేందుకు సంసిద్ధమయ్యాడు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో ఉన్న కళ్యాణ మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి సింహాసనం పై మనవాడనున్నారు. కళ్యాణ వేదిక ప్రాంగణాన్ని గ్యాలరీగా విభజించి షామియానా, అరటి - మామిడి తోరణాలు, పూల మండపం, గ్రీన్ మ్యాట్లతో తీర్చిదిద్దనన్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం శోభయానమానంగా భక్తులకు దర్శనమిస్తుంది. కళ్యాణాన్ని తిలకిచ్చేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 20 వేల మంది భక్తులు హాజరుకానుఉండడంతో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఆలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. కళ్యాణంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనాధికారులు, పాల్గొన్ననున్నారు.

**-అన్ని ఏర్పాట్లు చేసాం- ఆలయ మేనేజర్ పివి రమణ:-** శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు ఉన్నాయని, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కళ్యాణ వేడుకను చూద్దాం రారండోయ్ అని పిలుపునిచ్చారు..

## దోచుకున్న దొంగలు బాగానే ఉన్నారు

పినపాక (సూర్య మేజర్ )-తోగ్గుడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల పై బురద చల్లే ప్రయత్నం లో భాగంగా తప్పుడు వార్తలు రాపిస్తూ స్థానిక ప్రజలకు ఆ యువ నాయకుల పై చెడ్డ పేరు తెప్పిచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారు.నిజానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విజయం సాధించి అధికారం చేపట్టడానికి ముఖ్య పాత్ర పోషించింది పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసి అక్రమ కేసులు బనాయించిన వాటిన్నిటిని ఎదుర్కొని మడమ తిప్పకుండ కష్టపడింది ఒక కాంగ్రెస్ కార్యకర్తే నని సాక్షత్తు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి స్వయానా ప్రకటించిన విషయం అందరికి తెలిసినదే. ఇలాంటి నీకారసైనా కార్యకర్తలపై తప్పుడు కథనాలు రాపిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారే తప్ప అందులో ఏ మాత్రం నిజం లేదని స్పష్టంగా తెలుస్తుంది. పార్టీ కష్టకాలంలో ఎటువంటి ఆర్థిక లావాదేవీలు లేకపోయినా కేవలం పార్టీ కోసం సమయాన్ని,వారి సొంత డబ్బును ఖర్చు పెట్టి పేదలకు సహాయ సహకారాలు అందించిన వారిపై ఇలాంటి "దోచుకున్నాడానే" తప్పుడు వార్తలు రాస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడమని పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాధం తెలియచేశారు.ఇకపోతే అక్రమంగా దోచుకున్న దొంగలు ఏమి ఎరగనట్టు స్థానిక ఎమ్మెల్యే తో బాగానే ఉంటున్నారు కానీ ఈ కష్టపడ్డ కార్యకర్తలు మాత్రం నిందల పాలు అవుతున్నారని దీనికి పరిస్కారం త్వరలోనే వెతుకుతామని,మండల కార్యకర్తలందరినీ ఏకం చేసి త్వరలనే దొంగలకు బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయం సమ్మక్క. పూణెం వెంకటేష్. సనప కిష్టయ్య. పాయం సురేష్. కొమరం సమ్మక్క. రామయ్య. జార సుశీల. కొమరం సమ్మయ్య. పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో ఘర్షణ కారకులను కఠినంగా శిక్షిస్తాం.- ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను.





ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించి ఎవరి పార్టీలకు సంబంధించి వారు ప్రచారాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఒక పార్టీపై మరొకరు రెచ్చగొట్టే పద్ధతులో మాట్లాడిన ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించిన ఘర్షణల కారకులను కఠినంగా శిక్షిస్తామని ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రబాను పట్టణ సిఐ టి. కరుణాకర్ లు హెచ్చరించారు. ఇల్లెందులో ఆదివారం పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రబాను పట్టణ సీఐ టీ కరుణాకర్ లు మాట్లాడుతూ వివిధ పార్టీల వారు చేసుకునే ప్రచారంలో మత ఘర్షణలకు, రెచ్చగొట్టే పద్ధతులకు తావియ్య కూడదని అన్నారు. పార్లమెంటరీ ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేటట్టు చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి, పార్టీలకు నాయకులకు ఉందన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటించకుండా అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టం ఉపేక్షించబోదని తెలిపారు. సాధారణ పౌరులు అనారోగ్య రీత్యా, పెండ్లి కార్యక్రమాల పట్ల ఇంటి రిజిస్ట్రేషన్ విషయంలోకానీ, మరో విషయంలో కానీ 50వేల రూపాయల కంటే ఎక్కువ తమ వద్ద ఉండరాదని, అంతకంటే ఎక్కువ వున్న పరిస్థితిలో తగిన ఆధారాలు చూపాలని లేనిపక్షంలో డబ్బులను జప్తు చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఓటర్లకు డబ్బు ఆశ చూపి ఓట్లను అడగరాదని తెలిపారు. డబ్బులు పంచి ఓట్లు అడిగే వారు సైతం శిక్షాహర్హులవుతారన్నారు. ఇటీవల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని ఇల్లందు కానిస్టేబుల్ నాగరాజు సకాలంలో సి పి ఆర్ చేసి ప్రాణాలు కాపాడినందుకు ఈ కార్యక్రమంలో నాగరాజును డీఎస్పీ ఎన్. చంద్రబాను,పట్టణ సీఐ కరుణాకర్ లు శాలువ తో సత్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో అన్ని పార్టీల వారు పుర ప్రముఖులు హాజరయ్యారు.

## జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ,ఎస్పీ

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఎంతో ఆనందంగా సంతోషంతో పండుగను జరుపుకోవాలని చెప్పారు. ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త రంగులతో అనందాన్ని నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు ఈ హెూలీ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ రంగుల హెూళీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలని చెప్పారు. హెూళీ ఆడిన తర్వాత కాలువలు, చెరువులు, నదులు వాగులు, వంకలకు ఈతకు వెళ్ళద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని కలెక్టర్ సూచించారు.ద

## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని,సాబీర్ పాషా

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ పండుగను శుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులువాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి, ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి సమస్యలు కొనితెచుకోవద్దని, మహిళలపట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. పోలీసులు సూచించిన నిబంధనలు పాటించి ఉత్సహంగా పండుగ జరుపుకోవాలని కూనంనేని ప్రజలకు సూచించారు.

## రైతు వేదికబోర్డుకు నల్లరంగు వేసిన గుర్తుతెలియని వ్యక్తులు

టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలోని చుక్కాల బోర్డు పంచాయతీ పరిధిలో నిర్మించిన రైతు వేదిక నేమ్ బోర్డులను గుర్తు తెలియని వ్యక్తులు నల్లపేంట్ తోచెరిపేసిన సంఘటన ఆదివారం జరిగింది. ఇటీవల టేకులపల్లి మండల కేంద్రంలో మద్యం దుకాణాల యజమానులు సిండికేట్ కా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నానని నాలుగు మద్యం షాపులను లూటీ చేసిన విషయం చేసిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణ పూర్తి చేయకముందే. మండల పరిధిలో రైతు వేదిక నేమ్ బోర్డును నల్లరంగు తో మార్చడం వెనక పాత్ర ఎవరిదని మండల ప్రజలకు ప్రశ్నగా మారింది. ఈ విషయాలను టేకులపల్లి పోలీసులు ఏ విధంగా పరిశీలిస్తారని చూడాల్సి ఉంది.



## జిల్లా ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు - రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి.



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా ప్రజలకు రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు .ఈ హెూలీ పండుగ ప్రజలందరి జీవితాలలో సరికొత్త రంగులతో ఆనందాన్ని నింపాలని మన్సుపూర్తిగా ఆకాక్షించారు.ప్రతి ఒక్కరు ఈ హెూలీ పండుగను ప్రశాంత వాతావర్ణం లో ఆనందంగా జరుపుకోవాలని కోరారు .

## సోంపల్లి వారి అన్నప్రాసన్న వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల అశ్వాపురం సోంపల్లి రఘురామ్ - అనూషల కుమార్తె తేజిష్ట అన్నప్రాసన్న వేడుకలో పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ,డి.సి.సి.బి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత,మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# మీ ఉద్యమం నోట్లకోసమేనా

**-దళిత జాతి ఆత్మగౌరవాన్ని బీజేపీ కి తాకట్టు పెట్టిన మంద కృష్ణ.**
**- బోడ రమేష్ భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ కమిటీ సభ్యులు.**




పినపాక, సూర్య (మేజర్ న్యూస్)-ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పుకొని అమాయక దళితులను మోసం చేస్తూ అడుగడుగునా బీజేపీ అగ్రవర్ణ పెత్తన అమిత్ షా అనే అహంకారా ధ్యయానికి సలాం కొట్టి గులాం గిరి చేస్తు వర్గీకరణ పేరుతో దళిత జాతి ఉనికిని ఆత్మమాబీమానాన్ని తాక్కట్టు పెట్టి ధనర్జన చేస్తూ దళిత జాతికి దరిద్రంలా దాపూరించిన పెద్దలు మంద కృష్ణ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయకండి బీజేపీ కే ఓటు వేయండి అని బీజేపీ వస్తేనే వర్గీకరణ సాధ్యమని కాంగ్రెస్ పార్టీ దళితులను మోసం చేస్తుందని దగుల్బాజీ మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోడానికి మేము మీలా పిల్లులం కాదు గుర్తుపెట్టుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ కమిటీ సభ్యులు బోడ రమేష్ హెచ్చరించారు కేంద్రంలో ఇన్ని సంవత్సరాలు అత్యధిక బలంతో ఉన్న పార్టీ బీజేపీ నా? కాంగ్రెస్ పార్టీ నా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వర్గీకరణ చేయట్లేదు మనల్ని మోసం చేస్తుంది అని చెప్పకుండా కేంద్రంలో అధికారంలో లేని కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడం చూస్తుంటే బీజేపీ వాళ్ళ కు బాంచన్ అయ్యా అంటూ బీజేపీ తొత్తుగా మారవని ,ఇంకా మాయమాటలు చెప్పూ దళిత జాతిని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు . బద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రాంతంలో పుట్టి అణగారి పోతున్న దళితుల జీవితాలు మీ కంటికి కనిపించడం లేదా మీకు నిజంగా దళితుల మీద అంత ప్రేమానురాగాలు ఉంటే మొదటగా మీరు బీజేపీ నేస్తంగా ఉన్నారు కాబట్టి ఈ ఏజెన్సీ ప్రాంత దళిత జాతికోసం మీరు ప్రత్యేక మైన చట్టాలు చేపించి దళితులకు రిజర్వేషన్ లు అమలు అయ్యేట్టు గా ఎందుకు చేయలేక పోయారని దుయ్యపట్టారు .దళిత సమాజం అన్ని గమనిస్తూనే ఉంది. ఇంకా మీరు మోసం చేయాలని చూస్తే మోసపోవడానికి దళిత సమాజం సిద్ధంగా లేదు అని గుర్తుపెట్టుకోవాలని అని హెచ్చరించారు.

## వేంకటేశ్వరస్వామి కల్యాణంలో జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు కు ఘన సన్మానం



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-పాల్వంచ శ్రీనివాసపురంలోని గుడిపాడు లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వరుని కల్యాణమోహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ మోహోత్సవానికి ప్రత్యేక అతిధిగా కార్యక్రమం లో పాల్గొన్న జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు పామర్తి వెంకటేశ్వరరావు, తాటి పోతురాజు పాల్గొన్నారు.

## సరదా మాటున ప్రమాదం పొంచి ఉంది

**- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జై న్.**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )- ప్రజలకు , పలు ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, ఆశ్రమ, గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు హెూలీ పండుగ పర్వదినము సందర్భంగా భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి సంవత్సరం చతుర్దశి నాడు కాముని దహనం జరిపి, మరుసటి రోజు పాల్గున పౌర్ణమి రోజు హెూలీ పండుగను జరుపుకుంటారని, వసంత కాలంలో వాతావరణం చలి నుండి వేడికి మారటం వలన వైరల్ జ్వరం, జలుబు, లాంటి వ్యాధులు ప్రభలుతాయి కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారుచేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వలన ఈ వ్యాధుల వ్యాప్తి నుండి బయట పడవచ్చనే నమ్మకముతో ఈ పండగ జరుపుకుంటారని, ఈ పండుగ అంటే అందరికీ ఆనందమే కానీ స్వయంకృత అపరాధం వలన ఇబ్బందులు కొని తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, హెూలీ ఆడిన తర్వాత కాలువలను, చెరువులను, నదులు, వాగులు, వంకలకు ఎవరు వెళ్ళవద్దని, సరదా మాటు న ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్ళకుండా నియంత్రణ చేయాలని తెలిపారు.

# ఘనంగా మట్టల ఆదివార వేడుకలు






ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) - ఆదివారం మండల కేంద్రంలోని దక్షిణ ఇండియా సంఘం సి యస్ ఐ, రోమన్ క్యాథలిక్ మిషన్ ఆర్ సి యం చర్చిల ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు విశ్వాసులు ప్రాని కొమ్మల ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగిందని సిఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం ,ఆర్ సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 17న శ్రమల,ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయని ఈ రోజు క్రీస్తు ప్రభువును దావీదు తనయుడుగా యూదులరాజుగా హెూసన్నా , హెూసన్నా అంటూ కొబ్బరి/ఈత మట్టలను చేతబూని ఊరేగింపుగా పురవీధులలో మేళతాలలతో క్రీస్తు ప్రభువును మెరుషలేము దేవాలయానికి ఆహ్వానించిన రోజునమట్టల ఆదివారం వేడుకగా నిర్వహించుకుంటామని, సాతానుపై క్రీస్తు ప్రభువు విజయం సాధించిన విజయానికి సూచన గా కొబ్బరి, మట్టలతో ఊరేగటం యుదుల ఆచారమని అదే క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఆర్ సిఎం సి ఎస్ ఐ చర్చిలలో ని క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో మట్టల/మ్రాని,కొమ్మల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించుకోవడం క్రైస్తవుల ఆనవాయితీగా వస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో దీనసేవ సభ సిస్టర్స్ శాంతల్, స్వర్ణకుమారి,, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు పరమ స్వామిదాసు గాదుదుల, బాబు,కన్నయ్య, రామ్మూర్తి,నాగేన్,రాంబాబు,చంద్రబాబు దాసు ప్రవీణ్ చంటి స్త్రీల మైత్రి పరమ మనెమ్మ,మమత బాయమ్మ, మౌనిక,కిట్టి, వరమ్మా, మమ్మి, సులోచన, విజయ,లలిత,ప్రమీల, చిట్టెమ్మ సంతోషం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విజయ నర్సింగ్ హెూమ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)- విజయ నర్సింగ్ హెూమ్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల కేంద్రంలో ని జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి ఎంబిబిఎస్ , డీజీవో మాట్లాడుతూ... పేద ప్రజలు అందరూ హాస్పటల్ కి రాలేకపోవడంతో మేమే గ్రామీణ ప్రాంతాలకు వచ్చి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఈ ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని. ఉచిత వైద్యంతోపాటు కొన్ని మందులు కూడా పంపిణీ చేశామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్యాం కుమార్, డాక్టర్ శంకర్ రావు వ్యాపారస్తులు అబ్బు నాగేశ్వరరావు స్థానిక వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య కో ఆపరేటీవ్ డైరెక్టర్ సయ్యద్ హాఫీజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహార్, గ్రామీణ వైద్యులు ఎండి ఖాలీద్, సిరి నోముల నరేష్, యాసారపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## రాములోరి పెళ్లికి 12,800 కేజీల తలంబ్రాల బియ్యం అందజేత

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):- భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించబోయే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణమునకు ఆధ్యాత్మిక సేవా సమితి జంగారెడ్డిగూడెం కమిటీ సభ్యులు, రామభక్తులు ఉభయ గోదావరి జిల్లాల నుండి సహకరించిన 12,800 కేజీలు బియ్యాన్ని స్వామి వారి కళ్యాణమునకు ఉపయోగించే తలంబ్రాలు బియ్యం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయ ఈవో ఎల్ రమాదేవి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ ఆధ్యాత్మిక సేవా సమితి అధ్యక్షులు ముళ్ళపూడి సత్యనారాయణ శ్రీ రామ భక్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అశ్వారావుపేట సూర్య, (మేజర్ న్యూస్)-రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఏలూరు జిల్లా తడికలపూడి మండలానికి చెందిన జి అంజిమూర్తి అనే వ్యక్తి ద్విచక్రవాహనం వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం మండలంలోని నారంవారిగూడెం సమీప ఓ నర్సరీ వద్ద ఢీ కొట్టింది. దీంతో తలకు తీవ్రగాయం కాగా అంజిమూర్తి అక్కడికక్కడే మరణించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. మృతదేహాన్ని చిట్టితల్లి అంబులెన్స్ ద్వారా అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలలో గల మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

# నూతన గోశాల నిర్మాణమునకు భూమిపూజ







పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– ఆదివారం పాల్వంచ మండలం జగన్నాధపురం లోని పెద్దమ్మతల్లిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు . జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి పెద్దమతల్లి దర్శనం కోసం వస్తున్నారు . తమ మొక్కులను తీర్చుకోవటానికి తల్లి ని వేడుకుంటూ బోనాలు సమర్పించి బియ్యం, చీరలు, కనుములు సమర్పించుకున్నారు .భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి చేశారు .శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి ముందుగల స్థలంలో దాతలు పాల్వంచ వాస్తవ్యూలు దొబ్బల శ్రీనివాసరావు సుమారు రూ. 15,00,000/- లతో గోవులకు షెడ్ నిర్మాణము కోసం దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి. సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలివారు పాల్గొన్నారు.

**–నేడు దేవాలయంలో చండీహెూమం**



శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు పౌర్ణమిరోజున నిర్వహించే "చండీహెూమం" సోమవారం జరుపబడును. ఈ చండీహెూమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగుతాయన్నారు. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహెూమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ. 2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవాలి. చండీహెూమంలో పాల్గొన్న దంపతులకు



శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హెూమం చేయబడును. హెూమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. . 9866923261 లేదా 6303408458 ల వారిని సంప్రదించగలరని ప్రకటనలో తెలిపారు .

## చర్చిల్లో మట్టల ఆదివారం ప్రార్థనలు



అశ్వారావుపేట సూర్య, (మేజర్ న్యూస్)–మండల పరిధిలో అల్లిగూడెం, దిబ్బగూడెం, రామన్నగూడెం గ్రామాలలో గల చర్చిల్లో క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రార్థన మందిరంలో చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈస్టర్ పండగ ముందుగా వచ్చే ఆదివారం ను మట్టల ఆదివారం నేపథ్యంలో గ్రామాలలోని ఖర్జూరపు మట్టలను చేతిలో పట్టుకొని పురవీధుల్లో తిరుగుతూ దేవుని గీతాలను ఆలపించారు. పాస్టర్ సియోను కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవ ప్రత్యేక ప్రార్థన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సువార్త రమేష్, నెహెమియా, ఇస్తేరు, జైపాల్, ప్రభుదాసు, కిషోర్, సుధాకర్, సంఘస్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హెూలీని పర్యావరణహితంగా జరుపుకోవాలి

**–సింగరేణీయులకు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్ )–రంగుల పండుగ హెూలీని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉద్యోగులందరికీ ఆదివారం హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అలాగే మనకు మరియు పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

## కెఓసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పి ఓ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– కేఓసి లో సమస్యలు సత్వరమే పరిషరించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగర్ కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం కే ఓ సి,పి ఓ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ మాట్లాడుతు సమస్యలతొ కూడిన వినతిపత్రాన్ని ఇంచార్జి మేనేజర్ కెఎస్ఎన్ రాజు కు అందజేశామని, సింగరేణి కె తలమానికంగా నిలిచిన కెఓసి అధిక లాభాల ను అర్జిస్తు కార్మికుల సమస్యలపై యాజమాన్యం చిన్న చూపుచూస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.సుమారు ఆరు వందల కొట్ల లాభాలు వస్తున్న కెఓసి లొ కార్మికుల కు నెలవారీ ఇన్సేంటీయూ లెకపోవడం దారుణం అని ఆయన అన్నారు, యాజమాన్యం ప్లేడే లను ఎన్ మైనేస్–1 చెప్పి కొతలు విధించె వుత్తర్వులు వుంటే స్థానిక కెఓసి యాజమాన్యం ఎన్ మైనేస్–2 చేసి కార్మికుల కడుపు కొట్టుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పిట్ –1 ప్రాంతంలో శుద్ధ నీటి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడంలొ జాప్యం జరుగుతోందని సత్వరమే శుద్ధ నీటి ప్లాంటు ను ఏర్పాటు చేసి కార్మికుల కు స్వచ్ఛమైన నీరు అందించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.వినతిపత్రంలొ పేర్కొన్న సమస్యలు వేంటనె పరిష్కరించాలని వారు యాజమాన్యంను డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతిపక్ష యూనియన్లతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు,బిసి సంఘం ఉపాధ్యక్షులు ఎస్వీఎస్ఎన్ రాజు, పిట్ సహయ కార్యదర్శి షెక్ సర్వర్, వేంగళ రవి, సామల శ్రీనివాస్, పవన్ కుమార్,వెంకటపర్సయ్య,కనకరాజు, భావ్ సింగ్, కిషోర్, జాన్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ తిరుపతి రావు కుటుంబ సభ్యులని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )–మణుగూరు మండలం నివాసస్తులు డాక్టర్ పల్నాటి తిరుపతి రావ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని ఆదివారం పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు . ఈ కార్యక్రమం లో మణుగూరు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గోటి తలంబ్రాలతో భద్రాచలం వరకు పాదయాత్ర

**– జానంపేట నుండి మొదలుపెట్టిన భక్తజనం**

పినపాక సూర్య (మేజర్ న్యూస్)–భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి నవమి కల్యాణానికి గాను పినపాక మండలం జానంపేట హనుమాన్ ఆలయం నుండి గోటితో ఒలిచిన గోటి తలంబ్రాలతో ఆదివారం పాదయాత్రగా భక్తజనం బయలుదేరారు. గత 10 సంవత్సరాలనుండి గోటి తలంబ్రాలు వలిచి భద్రాచలం వరకు పాదయాత్రగా వెళ్లి దేవస్థానంలో అందిస్తామని తెలియజేశారు. జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ తలపై తలంబ్రాలు పెట్టుకొని మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు పాదయాత్రగా బయలుదేరారు.



## ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ నిర్వహించుకోవాలి.: ఎస్సై నాగుల్ మీరా



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా అన్నారు. పోలీస్ ఖమ్మం కమిషనరేట్ గారి ఉత్తర్వుల ప్రకారంగా రహదారులు,బహిరంగ ప్రదేశాలలో గుర్తుతెలియని వ్యక్తులపై,వాహనాలపై రంగులు చల్లకూడదని ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామాలలో ప్రధాన కూడళ్లలో మైకులు, డీజేలు, సౌండ్ బాక్సులు పెట్టి ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించరాదని, డీజే లకు మైకులకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. బైకులపై ర్యాలీలు మరియు గుంపులు గుంపులుగా ఉండటం చేయరాదు ఎటువంటి న్యూసెన్స్ చేస్తే సహించేది లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చింతకాని ఎస్సై హెచ్చరించారు.

## ఘనంగా మ్రాను కొమ్మల ఆదివారం





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (24) :** పట్టణం లోని ఆర్ సి ఎం చర్చి పెద్ద కోరుకొండిలోని , ఆర్ సి ఎం చర్చి పలు సి ఎస్ ఐ చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవులు పురవీధులలో కొబ్బరి మట్టలు ఈత కొమ్మలు పట్టుకొని యూదుల రాజాకు జయం జయం హెూసన్నా హెూసన్నా అంటూ ప్రత్యేక కీర్తనలతో బైబిల్ వాక్యాలతో పురవీధులలో బారీ ర్యాలీలు ప్రదర్శనలు చేశారు . ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు చేశారు. మత గురువులు జోజిబాబు,సురేష్ జోష్ ఆనందులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కోరుకొండి,చిన్న కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, చెన్నూరు, ఎర్రబోయినపల్లి ,లింగాల, పేరువంచ ,కప్పల బంధం, పుల్లయ్య బంజర, చంద్రుపట్ల, తదితర గ్రామాల క్రైస్తవులు సంఘ పెద్దలు, సంఘస్తులు కన్యాస్త్రీలుఉపదేశకులు దీక్ష సోదరులు యువతీ యువకులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేని వాహనాలు సీజ్..

*నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులే*

*ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...*

*పట్టుబడుతున్న వాహనదారుల నేర స్వభావంపై ఆరా..*

*వివిధ అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషణ*

*మధిర పట్టణ ఎస్సై సంధ్య*



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** నంబర్ ప్లేట్ సరిగా లేని వాహనాలను సీజ్ చేసినట్లు టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాను సారం ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్డ్రైవ్లో పాల్గొని వాహనాల డాక్యుమెంట్లు పరిశీలించి జరిమానాలు వేశారు. నంబర్ ప్లేట్ సరిగా లేని పలు వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఎస్సై సంధ్య మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు వాహనాల అన్ని పత్రాలు సక్రమంగా ఉంచు కోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. అతి వేగం, మద్యం సేవించి హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు హాని కలిగించవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు మన మంచికేనన్న సంగతి మరిచి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే జరిమానాలు వేసి జైలుకు పంపించక తప్పదన్నారు. తమపై కుటుంబం ఆధారపడి ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నేడే హెూలీ .. హెూలీ కారాదు విషాద కేళి

### సునేర్ వంటి రసాయన రంగులు వాడవద్దు





**మధిర: సూర్య (మేజర్ న్యూస్) :** (హెూలీ వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరిలో ఉత్సాహం ఉరకలేస్తుంది. రంగుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఉబలాటపడతారు. అయితే అలాంటి హెూలీ వేళ జాగ్రత్తలు కూడా అవసరమని వైద్యులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం హెూలీ పండుగ చాలామంది జీవితాల్లో విషాదాన్ని నింపుతున్న సందర్భంగా సహజసిద్ధమైన రంగులతో నే హెూలీ ఆడాలి . ఒకవేళ రసాయన రంగులతో ఎవరైనా హెూలీ ఆడితే అది మీ కళ్ళలో పడకుండా జాగ్రత్త తీసుకోవాలి.) హెూలీ అందరికీ ఇష్టమైన వసంతోత్సవం.. హెూలీ వచ్చిందంటే చాలు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ రంగుల పండుగను జరుపుకుంటారు. అలాంటి హెూలీ ఒకరి మధ్య మరొకరి అనుబంధాలనూ, స్నేహ సంబంధాలను బలోపేతం చేసే అపూర్వమైన పండుగ. నేడు హెూలీ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో రంగుల పండుగ ఘనంగా నిర్వహించబడుతుంది. అయితే విపరీతంగా వినియోగిస్తున్న రసాయన రంగులతో ప్రమాదాలు కూడా పొంచి ఉంటున్నాయి. కనుక హెూలీ ఆడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.సహజ సిద్ధమైన రంగులు వాడినంత వరకూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాని వాటిలో రసాయన రంగులు కలిస్తేనే చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. రసాయన రంగులతో కళ్ళు జాగ్రత్త , చర్మ సమస్యలు కూడా వచ్చే అవకాశం సునేర్ వంటి రసాయన రంగులతో పాటు పెట్రోలు, డీజిల్ కలిపి వాడే రంగులను అసలు వాడకుండా ఉండాలి. ప్రస్తుతం మార్కెట్లో దొరికే రంగుల్లో రసాయనాలు ఎక్కువగా ఉంటున్నాయి. వాటి జోలికి పోకుండా నాచురల్ కలర్స్ తో హెూలీ ఆడడం సురక్షితం. బాగా స్ట్రాంగ్ గా ఉండే కలర్స్ ను కూడా నేరుగా వాడటం మంచిది కాదు. ఇక పిల్లలు హెూలీ ఆడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కళ్లలోకి, నోట్లోకి రసాయనిక రంగులు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్నికొన్ని సందర్భాల్లో కళ్ళు పోగొట్టుకున్న ఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. కాబట్టి మన శరీరంలో అత్యంత కీలకమైన ఇంద్రియాలలో నేత్రాలు ఒకటి కాబట్టి నేత్ర సంరక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కళ్ళల్లోకి కలర్ పోయిందంటే వెంటనే నీటితో కడిగి కంటి వైద్యులను సంప్రదించడం మంచిది. కళ్ళు ఎర్రగా మారినా, కళ్ల వెంట నీళ్లు కారినా వెంటనే వైద్యుని సంప్రదించాలి. ఇక చర్మం మీద ఎలాంటి రాష్ వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి .

## తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ శ్రీనివాసరావు



**వైరాసూర్యమేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మం జిల్లా వైరాగ చెందిన దేవరకొండ శ్రీనివాసరావు నిమైతులైనారు ఖమ్మం నాగరాజు చెందిన గజ్జల వెంకన్న అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల వెంకటస్వామి ఇతర కార్యవర్గ ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది గత ఎంతో కాలంగా తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న నాయన బ్రాహ్మణులు అందరూ కలిసి అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇటీవల ఎన్నికల్లోని కాంగ్రెస్ పార్టీ అనుబంధం సంస్థగా ఎన్నుకోవడం జరుగుతుంది అని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మరియు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రులు ప్రభాకరు సహకారములతో న్యాయం బ్రాహ్మణ సమస్యను సాధించుకోవడం కోసం పాటుపడతామని ప్రభుత్వం ద్వారా ప్రతి పథకాన్ని నాయన బ్రాహ్మణస్కు చేరే విధంగా మేము పని చేస్తామని దేవరకొండ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అంగరంగ వైభవముగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చ్24)మండల కేంద్రంలోని కారేపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి(సంత)ఆలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీలక్ష్మి,పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర కల్యాణం కన్నుల పండువగా జరిగింది. తిరుమలలో తితిదే నిర్వహించే రీతిలో కళ్యాణోత్సవంను వేదపండితులు మంత్రోచ్ఛరణ మధ్య జరిపారు. కళ్యాణోత్సవంలో పోతునూక నాగేశ్వరరావు -- రేవతి, శ్యామల నితిన్ - స్వప్న, పెండ్యాల లక్ష్మినారాయణ - నాగమణి దంపతుల చేతుల మీదిగా కల్యాణంను వేదపండితులు ఈశ్వర శాస్త్రీ,నాగసాయి శర్మ, మల్లికార్జునశర్మ, వాసుదేవశర్మ, దేవేందర శర్మ, సోమరాజు లక్ష్మి నర్సింహ రావు జరిపించారు. కల్యాణోత్సవంలో ప్రముఖ విద్వాంసులు హుస్సేన్ బృందం సన్నాయి నాదస్వ రం ఆకట్టుకుంది. కల్యాణోత్సవంలో ఈవో నల్లమోతు శేషయ్య,అలయ ఇంచార్జీ పగడాల మోహన్ కృష్ణ,సిబ్బంది జవ్వాజి రంగయ్య,గ్రామపెద్దలు చిన్ని శ్రీనివాసరావు,రావూరి పండరి తదితరులు పాల్గొన్నారు. అనంతారం గ్రామంలో కృష్ణుడి పెండ్లి అనంతారం గ్రామంలో శ్రీరాధారుక్మిణి సమేత వేణుగోపాలకృష్ణ స్వామి కల్యాణాన్ని ప్రతిసంవత్సరం హెూలీ పండుగ సందర్భంగా ఆదివాసీ కుటుంబం జారె వంశస్తులు నిర్వహిస్తుంటారు. ఈ కల్యాణానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు గ్రామప్రభలతో తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణం సందర్భంగా ఈ ప్రాంతంలో జాతర వాతావరణం కనిపించింది.

# రాష్ట్ర ప్రజలకు హెూలి శుభాకాంక్షలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హెూలి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హెూలి పండుగను రాష్ట్ర ప్రజలు సోమవారం కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. హెూలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని, సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హెూలీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల హామీల అమలుతో సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని తెలిపారు.

# ఇది కండువాలు మార్చే పార్టీ కాదు

**కాంగ్రెస్ పార్టీ లో ఉన్నవారము ముద్దు**

**కాంగ్రెస్ పార్టీ లో పైట వేష గాల్లు వద్దు**

**మండల కాంగ్రెస్ పార్టీ తీర్మానం**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ (24) :** కాంగ్రెస్ పార్టీలోకి ఇతర పార్టీలకు చెందిన నాయకులను తీసుకోవద్దని, మండల కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. పట్టణం లోని స్థానిక డీఎస్పీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సాయంత్రం జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశనీకి సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు,ఏనుగు సత్యంబాబు ప్రభాకర చౌదరి నాయకత్వం వహించారు, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వస్తామని, అనేక మంది నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని, కొత్త వారి ఎవరిని పార్టీలోకి తీసుకోవద్దని సమావేశం లో నిర్ణయించారు, మండల స్థాయి నాయకులు ఎవరైనా కాంగ్రెస్ పార్టీలోకి రాదలుచు కుంటే స్థానిక ఎమ్మెల్యే అనుమతితో రావాల్సిందేనని స్పష్టం చేశారు. అదేవిధంగా మండలంలోని నాయకుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమేందని నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కాంగ్రెస్ కార్యకర్తల కు ఎన్నో జరగరాని ఇబ్బందులకు గురిచేసి అధికారం రాగానే మళ్లీ ఇక్కడ కూడా అధికారం చెల్లించేందుకు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్లోకి వస్తామంటే తాము ఒప్పుకోమని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతీ ఒక్కరూ, వారిధైన శైలిలో కృషి చేయాలని, వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేసిన నాయకులకు ,కార్యకర్తలకు, ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. అదికాక కాంగ్రెస్ పార్టీ కండువాలు మార్చే పార్టీ కాదు అని , పైట వేగాల్లు వద్దు అని వారు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, తోటకూర శేషగిరిరావు, ప్రభాకర చౌదరి,ఏనుగు సత్యంబాబు. లక్కినేని కృష్ణ, పసుమర్తి మోహన్రావు, షేక్ యాకూబ్ అలీ అత్తులూరి రంగారెడ్డి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, యేసు రెడ్డి, తోపాటు అనేకమంది ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# క్రీస్తు ప్రభువుకు వందనాలు

**కల్లూరు పుర వీధులలో మారు మ్రోగిన హెూసన్న గీతాలు**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (24) :** ప్రభువా నీకే వందనాలు అంటూ , మారు మ్రోగిన హెూసన్న గీతాలు అని పట్టణ విచారణ గురువులు, రెవ రెండ్, ఫాదర్ ,సురేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పుర వీధులలో తపస్కాల ఉపవాస దీక్షలో భాగంగా, చివరి ఘట్టాలలోని, ఆనాడు యేసు క్రీస్తును విడుదలలో జయహెూ యేసునాథ ఏసన్నకు జై అంటూ గార్ధభం పై ఊరేగిస్తూ క్రైస్తవులు భారీ సంఖ్యలో అత్యంత ప్రీతికర భక్తిశ్రద్ధలతో, ఆనాడు మ్రాని కొమ్మల ఆదివారాన్ని వారు ఘనంగా జరుపుకున్నారు .నేడు పట్టణ పరిధిలోని పుర వీధులలోని క్రీస్తు రాజు మందిరం నుండి, పునీత చిన్న తేరేజమ్మ దేవాలయం వరకు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని హెూసన్న నినాదాలతో , గీతాలతో మారు మ్రోగించారు.చివరి ఘట్టాలలో భాగంగా యేసు యొక్క గొప్ప సూచక గుర్తుగా తపస్కాల ఉపవాస దీక్షలో, ప్రధాన మైనదని ఫాదర్ వివరించారు. అనంతరం దివ్యబలి పూజలు, సమర్పించి ,వారం రోజుల పాటు జరిగే ఈ మహెూత్తర గడియలలో భాగంగా క్రైస్తవులు అత్యంత ప్రీతి కరంగా భక్తి శ్రద్ధలతో ప్రార్థనల్లో పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ ఆనంద్, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం సిస్టర్స్, పారిస్ కమిటీ , మరియదళం, ఉపదేశకులు ,దీక్ష సోదరులు, యువకులు , పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా సోమరాజు ఇంట రిసెప్షన్ వేడుక

**హాజరైన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందులు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోమరాజు సీతారామ రావు ఇంట వివాహ రిసెప్షన్ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి హాజరైయ్యారు. పెనుబల్లి మండలం రంగారావు బంజరకి చెందిన సోమరాజు సీతారామారావు కుమారుడు సోమరాజు పవన్ పల్లవిల రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోమరాజు సీతారామారావు అభిమానులు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన టేకులపల్లి వాసి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** జాతీయస్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కు పెనుబల్లి మండలానికి చెందిన యువకుడు ఎంపిక అయ్యాడు. పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన సిహెచ్ గణేష్ ఈనెల 31 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు బీహార్లో జరిగే 52వ సీనియర్ పురుషుల జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పొట్ల శ్రీకాంత్, డాక్టర్ పి. రఘునందన్, చలమాల కృష్ణయ్య, పాముల శ్రీను,అభినందనలు తెలియజేశారు. జాతీయస్థాయి గవర్నమెంట్ ఎంపిక అవడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :**బేతెస్థ ప్రార్థన మందిరం ముదిగొండ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధి వీధి తిరుగుతూ ఏసుక్రీస్తు సువార్త ప్రకటిస్తూ యేసు లోక రక్షకుడని యేసు సత్యము, జీవము,మార్గము ఆయనేనని పూరవీధులలో తిరుగుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్.పి.జే.శామ్యూల్ మాట్లాడుతూ యేసు క్రీస్తు శాంతి సమాధానానికి మూలపురుషుడని ఏసుప్రభు అందరికీ దేవుడని అంతే కాకుండా అకాల వర్షాల వలన నష్టపోయిన రైతుల కొరకు అదేవిధంగా అధికారుల కొరకు దేశ క్షేమం కొరకు ప్రార్థన నిర్వహించి శాంతి సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ అండ్ ఎస్తేర్ తదితర విశ్వాసులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి యుత వాతావరణంలో హెూలీ పండుగను జరుప్పుకోవాలి : ఎస్సై కె. మధుబాబు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల ప్రజలు సోమవారం జరుపుకునే హెూలీ పండుగను శాంతి యుత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై కె. మధుబాబు ఆదివారం తెలిపారు. ముందుగా మండల ప్రజలకు హెూలీ పండుగ శుభ్కాంక్షలు తెలిపారు. జిల్లా ఉన్నాధికారుల ఆదేశాల మేరకు ఎవరిని ఇబ్బందులకు గురి చేయకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బతీయకుండా హెూలీ ని నిర్వహించు కోవాలన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని కోరారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న పొంగులేటి ప్రసాద్ రెడ్డి





**ఖమ్మం సూర్య బ్యూరో/ కూసుమంచి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం రాత్రి కూసుమంచిలో ఏర్పాటు చేసిన ఇస్తారు విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ముస్లింలు ఆయనకు ఇమామి జామిన్ కట్టి, రుమాల్ కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. నెల రోజులపాటు ఎంతో నిష్టతో



జరుపుకునే ఈ ఉపవాస దీక్షల వల్ల అందరికీ ఆకలి దప్పుల విలువ తెలుస్తుందని అన్నారు. విజయవంతంగా ఉపవాసాలన్నీ పూర్తి కావాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లింలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు అహమద్ అలీ నివాసానికి వెళ్లి.. ఖర్జూరం తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి హోలీ శుభాకాంక్షలు



**ఖమ్మం సూర్య బ్యూరో :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

# వచ్చే హోలీ నాటికి అర్హులంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లలో ఉంటారు





**- ఆరు గ్యారంటీలతో అందరికీ లబ్ధి జరుగుతోంది..**

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

**- కూసుమంచిలోని మంత్రి శీనన్న క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలు**

కూసుమంచి: అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చబోతోందని.. వచ్చే హోలీ నాటికి పేదలంతా ఇందిరమ్మ కొత్త ఇళ్లల్లో ఉంటారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం అయన కూసుమంచి లోని మంత్రి పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయంలో గిరిజన మహిళలు, నాయకులతో కలిసి ముందస్తుగా రంగుల పండుగ సంబరాలు జరుపుకున్నారు.

**సతీమణి శ్రీలక్ష్మితో కలిసి బంజారాలతో ముచ్చట..**

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి.. తన సతీమణి శ్రీలక్ష్మితో కలిసి వివిధ తండాల నుంచి వచ్చిన బంజారా మహిళలతో ముచ్చటించారు. సంప్రదాయబద్ధంగా జరుపుకునే హోలీ వేడుకల విశేషాలు వారి మాటల్లోనే తెలుసుకున్నారు. ఆ తర్వాత అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీల అమలు ఆరంభమైందని, అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందని అన్నారు. ప్రాధాన్యం ప్రకారం అందరికీ న్యాయం జరిగేలా మన పొంగులేటి శీనన్న కృషి చేస్తున్నారని అన్నారు. ఈ హోలీ పండుగను అంతా సంతోషంగా, సంబరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన జంటకు ఆశీర్వాదం.. జక్కంపూడికి పరామర్శ

**కొనసాగిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన**



**సూర్య ప్రతినిధి/ తల్లాడ, పెనుబల్లి మేజర్ న్యూస్:** ఇటీవల అస్వస్థతకు గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బిల్లుపాడు మాజీ సర్పంచ్ జక్కంపూడి కృష్ణమూర్తిని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. తల్లాడ మండలం బిల్లుపాడు లోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. రంగారావు బంజర లో..: పెనుబల్లి మండలం రంగారావు బంజరలో సోమరాజు సీతారామరావు కుమారుడు పవన్- పావని నూతన వధూవరులను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. కొత్త జంట రిసెప్షన్ కు హాజరై.. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులతో కలిసి దీవించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కీసరి శ్రీనివాసరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, నవజీవన్, వంగా దామోదర్, వై.నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, బానోత్ నరసింహారావు, దీవిల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# హోలీ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో
# సిటి పోలీస్ యాక్ట్ ఆంక్షలు : పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో) :** హోలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. హోలి రోజున రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, బైక్‌లపై తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. వాహనాలపై గుంపులు.. గుంపులుగా ప్రయాణించవద్దని ఒకవేళ అలా ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా హోలీ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..అదేవిధంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్లపై పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, ప్రయాణీకులపైనా.. వాహనాలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లరాదనీ తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం (26-03-2024) ఉదయం 6:00 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్**

హోలీ పండగ నేపథ్యంలో మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్‌లు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు మూసివేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నెల 25వ తేదీన హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం(25-03-2024)ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం (26-03-2024) ఉదయం 6:00 గంటల వరకు వైన్స్ షాపులు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు, కల్లు దుకాణాలను 24 గంటల పాటు మూసివేయలని సూచించారు.

# తల్లిని కిరాతకంగా హత్య చేసిన కొడుకు




ఖమ్మం నగరంలోని రామన్నపేట కాలనీలో కన్నతల్లిని గంజాయి మత్తులో అతి కిరాతకంగా కన్నకొడుకు శనివారం అర్ధరాత్రి హత్యచేశాడు. హత్య చేసిన వ్యక్తి సోదరీ రమ్య అలియాస్ కరిమున్నీసా తెలిపిన వివరాల ప్రకారం... రామన్నపేట కాలనీలో గౌరీ పెద్ది రామలక్ష్మి(55)అలియాస్ మీరాబి తన కొడుకు గౌరీ పెద్ది శ్రవణ్(29),రమ్య కలిసి ఒకే ఇంట్లో జీవిస్తున్నట్లు తెలిపింది.శ్రవణ్ గంజాయి,మద్యం తాగిన మత్తులో తల్లి రామలక్ష్మిని గత మూడు రోజులుగా కొడుతూ శారీరకంగా హింసిస్తున్నట్లు రమ్య తెలిపింది.ఇదే క్రమంలో శనివారం అర్ధరాత్రి తల్లి రామలక్ష్మిని చిత్ర హింసలకు గురిచేసి,శ్రవణ్ హత్య చేసినట్లు రమ్య తెలిపింది.తల్లిని కొటొద్దని అడ్డువెళ్లిన రమ్య పిల్లలను చంపుతానని బెదిరించేవాడని వాపోయింది.శ్రవణ్ తల్లిని హత్య చేసి ఆదివారం తెల్లవారుజామున ఎవ్వరికీ అనుమానం రాకుండా,బాత్రూమ్ లో జారిపడి మృతి చెందినట్లు నివాస ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశాడు.హత్య చేసిన అనంతరం ఇంటి నుంచి శ్రవణ్ వెళ్ళిపోయాడు.తల్లి రామలక్ష్మి అంత్యక్రియల ఏర్పాట్లు సోదరి రమ్యకు అప్పగించాడు.బయట ఉండి ఫోన్ ద్వారా శ్రవణ్ పోలీసులు రాకముందే అంత్యక్రియలు చేసేందుకు ప్లాన్ వేశాడు.ఇదే క్రమంలో మృతురాలి బాడీపై రక్తపు మరకలు,దెబ్బలను గమనించిన ప్రజలు పోలీసులకు పిర్యాదు చేసారు.ఘటన స్థలానికి చేరుకున్న టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఖానాపురం హావేలి సీఐ భాను ప్రకాష్ లు కూతురు రమ్య ను తమదైన శైలిలో విచారణ చేశారు.సోదరుడు శ్రవణ్ తన తల్లిని హత్య చేసినట్లు పోలీసులకు రమ్య తెలిపింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాల్వంచ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ వంకాయలపాటి మృతి

– సంతాపం తెలిపిన డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)–పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి మురళీకృష్ణ (మెడికల్ షాప్ మురళి) అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్పనగర్ మొర్వెల్ అపార్టుమెంట్ లో ఆయన భౌతికకాయానికి ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎం ఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. రైతులకు ఎప్పుడు అందుబాటులో వుంటూ వంకాయలపాటి చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో లిసొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, పైడిపల్లి మనోహర్, పైడిపల్లి మహేష్, నల్లమల్ల సత్యం, గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గుడిపాడు శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి కళ్యాణం.







పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)– శ్రీ మోక్ష వెంకటేశ్వర దేవస్థానం నందు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగినది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలో శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామివారి కల్యాణానికి సహకరించిన శ్యామల గోపాలం ఫౌండేషన్ చైర్మన్ దంపతులు , దేవదాయ శాఖ , స్వామివారి భక్తులు ప్రముఖులు అధికారులు , మీడియా మిత్రులు అన్ని వర్గాల రాజకీయ పార్టీ నాయకులకు పరిపూర్ణ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్చకులు , కిషోర్ గారు, అనిల్ గారు, వాడే చంటి, ,భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు, కొత్వాల శ్రీనివాస్ , దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వర్లు, చందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, చారుగొండ్ల రమేష్ , పెద్దమ్మ గుడి ఈవో సుదర్శన్, బ్రేక్ ఇన్స్పెక్టర్ బెల్య నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్, కోరం రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కృష్ణ రావుల, %ూ్రా% నాయకులు కుంజా రమాదేవి, ఆదివాసి నాయకులు సోయం సత్యనారాయణ, వాసం రామకృష్ణ అరేం మహేష్, మచ్చ, తిరుమల రాజు, టైగర్ తోట కోటేశ్వర్రావు , నాదెళ్ల రవికుమార్ ,పార్శిక వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ నాయక్, పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకలు తిలికించారు. ఈ కార్యక్రమం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కోలాటం నృత్యలతో గోవింద నామాలతో మారుమోగిన గుడిపాడు భక్తజనం.

# పాల్వంచ మండల మైనారిటీ అధ్యక్షుడిగా కాజమీయ నియామకం



పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్) పాల్వంచ మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ముస్లిం మైనారిటీ వర్గానికి సంబంధించి మండల అధ్యక్షునిగా కాజా మియాను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పందెం వీరయ్య నియమించారు. ఈ సందర్భంగా ఆదివారం పాల్వంచ ప్రెస్క్లబ్లో కాజామీయా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేయాలని ముస్లిం మైనారిటీ వర్గాలకు పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకుంటూ అభివృద్ధి కోసం కృషి చేయాల గుని తనకు బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పార్టీ తు నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ పార్టీ నాయకులు ఎస్ ఎ రహిమాన్, ఎస్.కె గౌస్ పాషా ,ఎండి యూసఫ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు కార్యాలయం వద్ద కార్మికులకు నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షలు.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక ఏలూరి భవన్ సీఐటీయూ కార్యాలయం వద్ద బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు సీ ఎస్ సీ పారా మెడికల్ బృందం చే వెల్ఫేర్ కార్డు ఉన్న కార్మికులకు ఆదివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య సేవల కార్యక్రమాన్ని సిపిఎం నేతలు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, కామ నాగరాజు, పవన్,భద్రు,వెంకన్న ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలోసీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ సీఐటీయూ పోరాట ఫలితంగా బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందనీ ఈ క్రమంలో ఆదివారం బిల్డింగ్ వర్కర్స్ కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఈ ఉచిత వైద్య సేవలను 140 మంది కార్మికులు ఉపయోగించు కున్నారని తెలిపారు. బిల్డింగ్ వర్కర్స్ కూతుళ్ళ పెళ్లిళ్లకు ,కార్మికులు మృతి చెందిన వారు , గాయ పడ్డవారు వెల్ఫేర్ బోర్డు నుండి ఆర్థిక సహాయం పొందు తున్నరని అందుకే ప్రతి బిల్డింగ్ కార్మికుడు వెల్ఫేర్ బోర్డులో తమ పేరును నమోదు చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా మెడికల్ బృందం సాగర్, లక్ష్మీ ప్రసన్న,నవీన,గౌతమి, లావణ్య పాల్గొని అరోగ్య పరీక్షలు నిర్వహించారు.

# దశదిన కర్మలకు హాజరై ఎమ్మెల్యే పాయం



మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–మణుగూరు మండలం అశోక్ నగర్ కి చెందిన కాలేవారు ముత్తమ్మ, దశదిన కర్మలకు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకును పరామర్శించారు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# మూగజీవిని కాపాడిన కొత్తగూడెం ఫైర్ సిబ్బంది...

పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)–పాల్వంచ లో రామ్ నగర్ లో వాడుక లో లేని బావి లో పడిపోయి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వీధి కుక్క ను కాపాడాలని జంతు ప్రేమికురాలు యామినీ లక్ష్మీ ఇచ్చిన సమాచారం తో కొత్తగూడెం ఫైర్ సిబ్బంది మరియు స్థానిక మహిళలు కలిసి బావి లో అత్యంత దారుణ స్థితిలో ఉన్న కుక్క ను బయటికి తీసి ఆ మూగజీవి ప్రాణం కాపాడారు. ఇలా ప్రమాద కరమైన బావుల మీద అధికారులు దృష్టి పెట్టి ,వాటిని ముసేయించడం చాలా అవసరం అని జంతుప్రేమికులు వాపోతున్నారు.



# సింగరేణిలో పైరవీల జోరు




**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి రాజకీయ చట్రంలో ఇరుక్కొని విలవిల్లాడుతోంది. సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతీ పనిలోనూ రాజకీయ జోక్యం రోజురోజుకూ పెరుగుతోంది. నాయకుల అండదండలున్న కార్మికులు జూనియర్లు అయినా తమకు అనుకూలంగా పనులు చక్కబెట్టుకుంటున్నారు. సీనియారిటీతో సంబం ధం లేకుండా విధుల్లో మార్పులు చేయించుకుంటున్నారు. దీంతో సీనియా రిటీ ఉండి, అన్ని అర్హతలున్న కార్మికుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయా రైంది. పైరవీల కారణంగా అధికారి నుంచి కిందిస్థాయి కార్మికుడి వరకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

**–నిబంధనలకు విరుద్ధంగా విధులు....**

సింగరేణిలో సర్ఫేస్ పోస్టింగుల్లో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అండర్ గ్రౌండ్‌లో పని చేస్తూ అనారోగ్యం పాలైన వారు, సీనియర్లు సర్ఫేస్‌లో విధులు నిర్వహించేం దుకు అర్హులు. వీరిని ప్రాజెక్టు అధికారి, జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో లైట్ జాబ్ పనుల్లో నియమించే వారు. ప్రస్తుతం ఆ నిబంధనలేవీ అమ లు కావడం లేదు. పలుకుబడి ఉన్న వాళ్లను అందలం ఎక్కిస్తున్నారు. విధుల్లో చేరి రెండు, మూడు నెలలు గడవని జూనియర్లకు సైతం సర్ఫేస్ జాబ్‌లు విరివిగా లభిస్తుండటమే దీనికి నిదర్శనం. గతంలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కార్మికులకు లైట్ జాబ్ కోరుతూ అధికారులకు ఉత్తరాలు రాసేవారు. దానిని పరిశీలించిన అధికారులు తదుపరి చర్యల నిమిత్తం కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయానికి పంపేవారు. అక్కడ పరిశీలించిన ఉన్నతాధికారులు కార్మికుని స్థితిగతులు, ఆరోగ్యం వివరాలు పరిగణనలోకి తీసుకుని న్యాయం అనిపిస్తేనే సర్ఫేస్‌కు బదలాయిస్తూ ఆదేశాలు జారీ చేసేవారు. లేని పక్షంలో తిరస్కరిస్తూ మరికొంత సమయం పడుతుందని నేరుగా కార్మికునికే ప్రత్యుత్తం అందేది.

**–సామాన్యులకు అందని న్యాయం**

ప్రస్తుతం సింగరేణిలో అర్హతల కంటే రాజకీయ బలం ఉంటేనే పనులు అయ్యే పరిస్థితి నెలకొంది. పైరవీల కారణంగా సామాన్య కార్మికులు, అర్హతలున్న వారికి తీవ్ర నష్టం జరుగుతోంది. ప్రజాప్రతినిధుల వద్దకు సామాన్య కార్మికుడు వెళ్లలేని పరిస్థితి. అదే పలుకుబడి ఉన్న వాళ్లకు పెద్దపీట వేస్తున్నారు. ఈ కారణంగా సంస్థలో వ్యవస్థ మొత్తం దెబ్బతిం టుండగా, మీడియేటర్ వ్యవస్థ రూపు దిద్దుకుంటోంది. ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉన్న కార్మికులను చేరదీస్తున్న మధ్యవర్తులు నాయకుల పేరు చెప్పి దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో లైట్ జాబ్‌కు లక్ష వరకు వసూలు చేస్తూ సర్ఫేస్ అవకాశాలు కల్పి స్తున్నట్లు బహిరంగంగా ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా, రాజకీయ ప్రభావం చూపే కార్మికులపై చర్యలు ఉంటాయని, కంపెనీ స్టాండింగ్ ఆర్డర్‌లో స్పష్టం ఉంది. పైరవీలు చేసినట్లు రుజువైతే రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఈ నిబంధన ఆఫీసర్లకు సీరియస్‌గా ఉండేది. అయితే గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ హయాంలో సైతం అదే పద్ధతి కొనసాగడంతో సామాన్య కార్మికులకు న్యాయం జరగడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

–డిప్యుటేషన్ పేరుతో బదిలీలు

అండర్ గ్రౌండ్ కార్మికులను నేరుగా సర్ఫేస్‌కు బదిలీ చేసే వెసలుబాటు లేదు. అలా బదిలీ చేయాలంటే బలమైన కారణం ఉండాలి. దానికి భిన్నంగా డిప్యుటేషన్ పేరుతో సర్ఫేస్ బదిలీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అనేక మంది అర్హతలేని జూనియర్లు డిప్యూటేషన్ పేరుతో సర్ఫేస్ పోస్టులు కొట్టేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. డిప్యూటేషన్ అవకాశం మూడు నెలలకు మించి కల్పించరాదు. అలా కల్పిస్తే అది పర్మినెంట్ పోస్టింగ్ గానే పరిగణిస్తారు. అయితే సింగరేణిలో మాత్రం డిప్యూటేషన్ పేరుతో సంవత్సరాలుగా పాతుకుపోతున్న వారు అనేక మంది ఉన్నారు. ఒకవేళ పీఎం, జీఎం కార్యాలయాల్లో సిబ్బంది అవసరమైన పక్షంలో ఖాళీల వివరాలతో కూడిన నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. ఆయా పోస్టులకు సీనియారిటీ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ నుంచి వర్కర్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అనారోగ్యం బాగాలేని వారు కూడా ఈ పోస్టులకు అర్హులు. అయితే అందుకు భిన్నంగా పలుకుబడి ఉన్న కార్మి కులకు పోస్టింగులు ఇస్తున్నారు. ఈ కారణంగా అర్హతలున్న సీనియర్ కార్మికులు, ట్రామర్, కోల్‌కట్టర్‌లు దశాబ్దాలుగా అండర్ గ్రౌండ్‌లోనే మగ్గాల్సి వస్తోంది. ట్రామర్, కోల్‌కట్టర్ విధులను సంస్థలో అత్యంత ప్రధానమైనవిగా భావిస్తారు. ప్రస్తుతం ఆ పోస్టులకు విలువ లేకుండా పోయిందనే చెప్పాలి. అండర్ గ్రౌండ్ మైన్‌లో ఆయా పదోన్నతులు తీసుకునేందుకు జూనియర్లు ముందుకు రావడం లేదు. ప్రమోషన్ తీసుకుంటే అండర్ గ్రౌండ్‌లోనే మగ్గాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. అదే పలుకుబడి ఉపయోగిస్తే వెంటనే సర్ఫేస్‌కు వెళ్లవచ్చునే ఉద్దేశ్యంతోనే పదోన్నతులు వద్దనుకుంటున్నట్లు సమాచారం.

**–రాజకీయ జోక్యం తగ్గించాలి**

–రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి

సింగరేణిలో రాజకీయ జోక్యానికి స్వస్తి పలకాలి. మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతోంది. కనీస అర్హత లేని జూనియర్లు కూడా సర్ఫేస్ ఉద్యోగాలు అవలీలగా కొట్టేస్తు న్నారు. సంస్థలో పని చేసే కార్మికుల్లో 50 శాతం మంది ఇదే కోవకు చెందిన వారు ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వ్యవస్థలో లోపాలను గుర్తించడం ద్వారా సంస్థ మనుగడకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోయిన మొబైల్ రికవరీ..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...తిరుమాలయ పాలెం మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన జి.కిరణ్ కుమార్, ఇటీవల తిరుమలాయ పాలెం మండలం అను అతను తన వీ ఓ %×యీూా% 13,000/- విలువ గల మొబైల్ పోయిందని అతను పోలీసుల కు పిర్యాదు చేసిన వారం రోజులలో పోలీసుల శక్తి మేరకు పోయిన మొబైల్ ను తిరిగి రికవర్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఎస్సైకి సిబ్బందికి కిరణ్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై బి కృష్ణప్రసాదరావు,సిబ్బంది తేజవత్ రమేష్, నల్లబెల్లి శ్రీశైలం , తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ**

ఖమ్మం, (సూర్య బ్యూరో): పదో తరగతి పరీక్షల్లో నిబంధనల ఉల్లంఘనకు ఏమాత్రం ఉపేక్షించేది లేదని జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాటి పదో తరగతి గణిత పరీక్షా సమయంలో కూసుమంచి మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా 144 సెక్షన్ విధించినను, పరీక్షా కేంద్రం వద్ద తిరుగాడుతూ, పరీక్షా నిర్వహణలో ఆటంకాలు కలిగించిన తేజావత్ రిషి అరవింద్, బానోతు మంగులాల్, రెడ్డిమల్ల గణేష్, ఇంతియాజ్ అహ్మద్, ఎండి. ఆర్షద్ అహ్మద్, కొక్కిరేని సీతారాములు పై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వెంకట్ రెడ్డి ఫిర్యాదు మేరకు కూసుమంచి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా సమయాల్లో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉల్లంఘన, తెలంగాణ పబ్లిక్ పరీక్షలు యాక్ట్ 25 ఆఫ్ 1997 లో సూచించిన మాల్ ప్రాక్టీస్, ఎటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడ్డ కఠిన చర్యలు ఉంటాయని జిల్లా విద్యాధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## విద్యార్థులకు కాపీలు అందించే వారిపై కేసు నమోదు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో మాల్ ప్రాక్టీస్ కు ప్రయత్నించిన ఏడుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మార్చి 23 వ , తారీకు న జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూసుమంచిలో ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షకు హాజరవుతున్న వారి బంధువులకు జవాబు పత్రాలు (ఆన్సర్ కాపీ స్లిప్‌లు)అందించాడానికి, ప్రయత్నించడం ద్వారా, పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన , ఆ ఏడుగురు వ్యవహారానికి సంబంధించి ఆదివారం పాటశాల కూసుమంచి హెడ్ మాస్టర్ రామిని వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు సి అర్ నంబర్ 61/2024 యు బై ఎస్ 188 ఐ పీ సీ సెక్షన్ 8 ఆఫ్ ది తెలంగాణ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ ఆఫ్ , మల్ పార్టీస్, అన్ఫర్ మెన్స్ చట్టం 1997 ,511 అర్ బై డ బల్ యు 34 ఐ పీ సీ సెక్షన్స్ కింద కూసుమంచి పోలీసు స్టేషన్లలో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలలో యేటువంటి అవకతవకలు జరుగలేదని, విచారణలో వెల్లడైందని ,ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. నిందుతుల వివరాలు ఇలా ఉన్నాయి : యే వన్ ముద్దాయిగా,తేజావత్ రిషి అరవింద్ 18 సం,, విద్యార్థి ఏ టు,బానోత్ మంగూలాల్, 36 సం,, ప్రైవేట్ ఉపాధ్యాయుడు,ఏ త్రీ,రెడ్డిమల్ల గణేష్ 20 సం,, విద్యార్థి , ఏ ఫోర్,మైనర్ ,ఏ ఫైవ్, యం డి ఇంతియాజ్, 30 సం, కూసుమంచి గ్రామంలో ప్రైవేట్ ఉపాధ్యాయుడు.ఏ సిక్స్,హర్షద్ 35 సం,, కూసుమంచి గ్లోబల్ స్కూల్ కరస్పాండెన్ట్ ఏ సెవెన్,కొక్కిరేణి సీతారాములు 35 సం,,ప్రగతి స్కూల్, కరస్పాండెంట్ కూసుమంచి గ్రామం , గా వారిని ఎస్సై కిరణ్ కుమార్ గుర్తించి వారిపై కేసు నమోదు చేశారని ఆయన తెలిపారు.

## బి ఆర్ ఎస్ కు గుడ్ బై చెప్పనున్న సండ్ర సైనికుడు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:** హేమహేమి నాయకులు ఎవరు తన వెంట నడవకున్నా,కుల,ఆర్థికపరంగా మిగతా నాయకులతో పోలిస్తే బలంగా లేకపోయినా తను నమ్మిన నాయకుడి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి కష్టకాలంలో సండ్ర వెంకటవీరయ్యకు అండగా,దండుగా నిలబడిన నాయకుడు త్వరలో బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పనున్నాడు అనేది విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకెళ్తే మండల కేంద్రానికి చెందిన ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు గత కొన్ని రోజులు గా బిఆర్ యస్ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనటం లేదు. మారిన రాజకీయ సమీకరణాల భాగంగా 2009 లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పోటీ చేసినప్పటి నుంచి ఆయన ముఖ్య అనుచరుడుగా ఉన్నాడు.రెండు పర్యాయలు టీడీపీ మండల అధ్యక్షులు గా ధూపాటి భద్రరాజు ఉన్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా సండ్ర రికార్డు మండలం నుంచి భద్రరాజు కృషి ఎనలేనిది.2018 నుంచి 2023 వరకు వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా కొనసాగారు.బీసీ నాయకుడిగా మండలం లోనే అందరితో పరిచయలు ఉన్న వ్యక్తి దూపాటి.రాజకీయం గా ఒక నిబద్ధత కలిగిన నాయకుడైన భద్రరాజు మారితే ఆయన వెంట మరి కొంతమంది నాయకులు పార్టీ మారే అవకాశం ఉంది.ఒకవేళ అదే జరిగితే మండలంలో బలంగా ఉన్న సండ్రకు మాత్రం గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సింగరేణిలో న్యూడెమోక్రసీ కాగడాల ప్రదర్శన

**నిజమైన దేశభక్తులు భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖదేవ్‌లు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లిమార్చి24) మండల కేంద్రంలో భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ లు వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాగడాల ప్రదర్శన నిర్వహించారు.సింగరేణి ప్రధాన రహదారుల మీదిగా కాగడాల ప్రదర్శన ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ సాగింది. ఈసందర్భంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్ జరిగిన సభలో ఎన్డీ జిల్లా నాయకులు వై.ప్రకాశ్ మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటీష్ దాస్య సృంఖాల నుంచి విముక్తికి తమ జీవిత్యాలను త్యాగం చేశారని కొనియాడారు.నేడు పాలకులు తీరు అనాటి బ్రిటీష్ పాలనను తలపిస్తుందని విమర్శించారు.రాజ్యాంగ సంస్థలను ప్రతిపక్షాలపై ఉసికొల్పి ఎన్నికలలో అక్రమపద్దతిలో గెలవాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు.అన్ని వర్గాల ప్రజలను దోచుకోవటానికి కార్పొరేట్ శక్తులకు ప్రధాని మోడీ లైసెన్స్ ఇస్తున్నారని విమర్శించారు.నిరంకుశ పాలకుల విధానాలకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఈకార్యక్రమంలో ఎన్డీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్,కంచర్ల శ్రీనివాసరెడ్డి, కావేటి నాగేశ్వరరావు, పివైఎల్ జిల్లా నాయకులు గడ్డం వెంకన్న,ఆలెం గురవయ్య, ఎర్రయ్య, నరేష్,సురేష్,సతీష్,కోటయ్య,వెంకన్న, శివయ్య, డి.రామ్మూర్తి, వై.జానక, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నాటి గురువులతో పూర్వవిద్యార్థులు

**సరస్వతిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి 24)మండల పరిధిలోని కామేపల్లి క్రాస్రోడ్లో గల సరస్వతీ విద్యాలయంలో ఆదివారం 2004-05 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ నామా రామారావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుల్లో గురువులతో పాటు తల్లిదండ్రులది కీలకపాత్రన్నారు.తల్లిదండ్రుల సహకారంతోనే గురువులు తమ శిష్యులకు నాణ్యమైన విద్యాబోధనను అందించగలరన్నారు. సుమారు రెండున్నర దశాబ్ధాల తర్వాత ఒకే వేదికపై చేరుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవటం అభినందనీయమన్నారు.అనంతరం పూర్వవిద్యార్థులు తమ గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో శేషు, నారాయణ,రామ్మూర్తి,జాన్మియా, బాస్కర్,



ఉపేందర్, రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.కే. అహ్మద్పషా, మల్లికంటి కృష్ణమూర్తి,నల్లమోతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## వెంకిట్యాతండాలో నిర్వహిస్తున్న కాముడి దహనం

**సింగరేణి గ్రామంలో హెూలీ సంబురాలు..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చ్24 ) మండలంలో హెూలీ పండుగను ఆదివారం ఉత్సహంగా జరుపుకున్నారు.మోటర్ సైకిళ్ల పై తిరుగుతూ కేరింతలు కొడుతూ యువత అనందోత్సవాల మధ్య రంగులు పూసుకుంటూ సందడి చేశారు. మార్వడి సమాజ్ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



వెంకిట్యాతండాలో తండా పెద్దలు కాముడి దాహనం నిర్వహించి నృత్యాలు చేస్తు సందడి చేశారు.తండాల్లో హెూలీ ఉత్సవం కనుల విందుగా సాగింది.బంజారా మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ హెూలీని జరుపుకున్నారు.చిన్నపిల్లలు సైతం హెూలీలో తోటి మిత్రులపై బుక్క, నీళ్లు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.



## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**మాదిగలను మోసం చేసిన ఏ పార్టీకైనా గుణపాఠం తప్పదు**
**ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎం హచ్ డి రాష్ట్ర అధ్యక్షులు**
**కురుపల్లి శ్రీనివాస్ మాదిగ**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :** ఎస్సీ వర్గీకరణ సత్వరమే చేసి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాది హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో జరిగిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నట్లు ఒక ప్రకటన లోతెలిపారు.తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ముఖ్య కార్యకర్తల సమావేశనీకి కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర అధ్యక్షులు హెచ్ వెంకటేష్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు , మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జిలక రవీందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మోసం చేసిన బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ మేనిఫెస్టో పెట్టి 10 సంవత్సరాల దాటిన మాదిగ మాదిగ ఉప కులాలను మోసం చేశారన్నారు ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి లు వర్గీకరణ చేస్తానని మోసం చేసిన బిజెపి పార్టీకి మాదిగ మాదిగ ఉప కులాలు ఓటు అనే ఆయుధంతోని ఓడించాలని పిలుపునిచ్చారు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన పార్టీలకు తగిన బుద్ధి చెప్పే టైం ఆసన్నమైందని ఓట్ల కోసమే వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకొస్తూ మాదిగ మాదిగ ఉపకులాలను మోసం చేస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో మాదిగ జనాభా ఎక్కువ శాతం ఉన్న మాదిగలను పట్టించుకోలేని ముఖ్యమంత్రి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు. రెండు సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసిన మాలలకు సీట్లు కేటాయించి మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు తెలంగాణ మాదిగ హక్కుల దండరా వ్యవస్థాపక అధ్యక్షులు జున్ను కనకరాజు మాదిగ జాతీయ అధ్యక్షులు వేముల. బలరాం మాదిగ నాయకత్వంలో నిరుద్యోగ యువతకి ఉపాధి రంగాల్లో రాజకీయ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని పారిశుధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ మాదిగ కులదండరా నిరంతర పోరాటం చేస్తుందని పోరాటానికి మాదిగ మాదిగ ఉపకులాలు మేధావులు విద్యార్థులు యువత కార్మికులు అందరూ ఐక్యతను సాటి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు అనంతరం మాదిగ మహిళా అధ్యక్షురాలుగా నేలమర్రి రజిత మాదిగ ను ఎన్నిక చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు దాసరి పుల్లయ్య మాదిగ గట్టిగుండ్ల వేణు మాదిగ వద్దే ఇద్దమ్మా మాదిగ జనక ఎల్లమ్మ గట్టిగుండ్ల శ్రీలత సుగుణమ్మ జనక పేరయ్య మాదిగ వడకాల వెంకటమ్మ గద్దల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు